ప్రజాశక్తి

బుధవారం 21 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడలో అభివాదం చేస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు బండి శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- ఎపి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు
- చలో విజయవాడకు సిద్ధం కావాలని పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి గౌరవం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమాఖ్య (ఎపి జెఎసి) చైర్మన్ బండి శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి జెఎసి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఎపి జెఎసి ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఎ.విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో అంగీకరించిన డిమాండ్ల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఇప్పటి వరకు జరిగిన 11 జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు చాయ్, బిస్కెట్లకే పరిమితమయ్యాయన్నారు. తాము ఇప్పటివరకు ప్రభుత్వం విధించిన గడువులను గౌరవించామన్నారు. గతంలో ప్రభుత్వమే అంగీకరించిన డిమాండ్లపై (మిగతా 6లో)

మచిలీపట్నంలో ధర్నా చేస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు వార్త 5లో

పొలిటికల్ సర్కస్!

- జోరందుకున్న ఫిరాయింపులు
- టిడిపి నూజివీడు ఇన్చార్జిగా ఎంఎల్ఎ సారథి
- వైసిపిలోకి ముద్దరబోయిన
- త్వరలో టిడిపి గూటికి వసంత కృష్ణప్రసాద్ !



ఎంఎల్ఎ సారథి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ముందు ఉమ్మడి కృష్ణాజిల్లాలో రాజకీయాలు సర్కస్‌లా మారిపోయాయి. ఒక పార్టీలో సీటు రాని వారు మరోపార్టీలోకి వెళ్లిపోతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి కృష్ణాజిల్లాలో అత్యధిక స్థానాలు గెలుపొందేందుకు వ్యూహ రచన చేస్తున్నాయి. దీనిలో భాగంగా అధికార వైసిపి అధిష్టానం పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జులను మారుస్తోంది. వైసిపితోపాటు టిడిపి, జనసేన పార్టీలు ఆర్థికంగా, సామాజికంగా బలమైన అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి. వైసిపి పెనమలూరు సిట్టింగ్ ఎంఎల్ఎ కొలుసు పార్థసారథిని టిడిపి అధిష్టానం నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గానికి, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2014 ఎన్నికల్లో బందరు పార్లమెంట్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా సారథి పోటి చేసి ఓడిపోయారు. 2019లో వైసిపి నుండి పెనమలూరు ఎంఎల్ఎగా గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో పెనమలూరు సీటు కేటాయించేందుకు వైసిపి నిరాకరించడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో చంద్రబాబును కలిసి టిడిపిలో చేరి నూజివీడు అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. టిడిపికి నూజివీడు ఇన్చార్జిగా ఉన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తనకు పార్టీ అన్యాయం చేస్తోందని చెబుతూ వైసిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. దీంతో కెపి.సారథి అధికారికంగా టిడిపిలో చేరకముందే ఆ పార్టీ అధిష్టానం ఆయనను నూజివీడు ఇన్చార్జిగా నియమించింది. మరోవైపు మైలవరం వైసిపి సిట్టింగ్ ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ ఆ పార్టీని వీడి త్వరలో టిడిపిలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. తొలుత ఈనెల 13న టిడిపిలో చేరతారని వూహాగానాలు వచ్చినా ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తున్నారు. ఈనెల 22, 23 తేదీల్లో టిడిపిలో చేరే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. మంత్రి జోగి రమేష్‌తో ఉన్న విభేదాల కారణంగానే వసంత వైసిపిని వీడినట్లు ప్రచారం జరుగుతోంది.

పెనమలూరులో పట్టుకోసం మంత్రి జోగి ప్రయత్నాలు

గత ఎన్నికల్లో పెడన నియోజకవర్గం నుంచి గెలుపొందిన మంత్రి జోగి రమేష్‌ను తాజాగా పెనమలూరు ఇన్చార్జిగా వైసిపి అధిష్టానం నియమించింది. ఈక్రమంలో ఆయన నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు ప్రయత్నాలు మొదలెట్టారు. పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. పోరంకిలో లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో క్రైస్తవ పాస్టర్లతో నిర్వహించిన సమావేశం వివాదంగా మారింది. పెద్దఎత్తున తాయిలాలు పంచిపెట్టారనే ప్రచారం జరిగింది.

వైసిపి మైలవరం ఇన్చార్జి మార్పు?

తిరుపతిరావు స్థానంలో ముద్దరబోయినకు అవకాశం !

ముద్దరబోయిన, తిరుపతిరావు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిని మార్పు చేసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ను కాదని మైలవరం జడ్‌పిటిసి సర్నాల తిరుపతిరావును వైసిపి అధిష్టానం ఇటీవల నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించింది. అనంతరం తిరుపతిరావు మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలువురు వైసిపి నాయకులను కలుసుకుంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈలోగా సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టిడిపిలో చేరేందుకు ముహూర్తం రెడీ చేసుకుంటున్నారు. ఆయన మైలవరం నుండే టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. టిడిపి తరపున వసంత కృష్ణ ప్రసాద్ రంగంలో ఉంటే కమ్మ సామాజిక వర్గానికి చెందిన గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్, విజయవాడ ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేత, మంత్రి జోగి రమేష్‌లలో ఎవరో ఒకరు చివరి క్షణాల్లో పోటీలోకి దిగుతారని ప్రచారం (మిగతా 6లో)

వైఎస్ఆర్ కళ్యాణమస్తు జమ

- ఎన్‌టిఆర్ జిల్లాలో 294 మందికి రూ.2.52 కోట్లు
- కృష్ణాజిల్లాలో 363 మందికి రూ.2.88 కోట్లు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ఆర్థిక అసమానతలు తొలగించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి గౌరవంగా వివాహాలు జరిపించేలా తోడ్పాటును అందించేందుకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాది తోఫా 5వ విడత కింద 10,132 జంటలకు రూ.78.53 కోట్ల ఆర్థిక సాయం పంపిణీ చేసే కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో విజయవాడలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డిల్లీరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో 294 మందికి 2 కోట్లా 51 లక్షల 70 వేల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. వీరిలో బిసిలు 101 మంది, ఒసిలు ఒకరు, ఎస్‌సిలు 134 మంది, ఎస్‌టిలు 15 మంది, మైనారిటీ 43 మంది ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి బి.విజయభారతి, బట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె. గీతాంజలి దేవి, లిడ్ క్యాప్ డైరెక్టర్ ఝాన్సీ, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నంలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ పి.రాజాబాబు (మిగతా 6లో)



మచిలీపట్నం, విజయవాడల్లో లబ్ధిదారులకు నమూనా చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్లు పి.రాజాబాబు, ఎస్.డిల్లీరావు తదితరులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

కేంద్రీయ విద్యాలయ భవనం పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తాత్కాలిక భవనాన్ని ప్రత్యేకంగా వచ్చిన సెంట్రల్ టీమ్ తో కలిసి నందిగామ మొండితోక జగన్‌మోహన్‌రావు పరిశీలించారు. ఈ ఏడాది నుంచే కేంద్రీయ విద్యాలయం తాత్కాలిక భవనంలో అడ్మిషన్లు ప్రారంభించి.. తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రత్యేకంగా వచ్చిన కేంద్రీయ విద్యాలయ అధికారులు తాత్కాలిక భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయం తాత్కాలిక భవనంలో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశాం... తరగతులు నిర్వహించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాం.. ఉన్నతాధికారుల నిర్ణయమే తరువాయి.. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం హనుమంతుపాలెంలోని టిడ్కో ఇళ్ల వద్ద కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనానికి కేటాయించిన స్థలాన్ని.. అప్రోచ్ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భవనాలను పరిశీలించిన కేంద్ర అధికార బృందం

జర్నలిస్టుపై దాడి అప్రజాస్వామికం

ప్రజాశక్తి - భవానీపురం : అనంతపురం జిల్లా రాప్తాడు లో సిఎం జగన్ పాల్గొన్న సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై వైసిపి కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి వంటిదని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫోటో జర్నలిస్ట్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండించారు. దాడిచేసిన వారిని అరెస్టుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే దీనిపై ఆ జర్నలిస్టుకు న్యాయం జరిగేలా ఉద్యమిస్తానని ఆయన పేర్కొన్నారు.

విజయవాడ ఇగ్నో విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం 37వ స్నాతకోత్సవం న్యూఢిల్లీ లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేతుల మీదుగా విజయవాడ ఇగ్నో ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలు అందుకున్నట్లు విజయవాడ ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సంచాలకులు డాక్టర్ కె.సుమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూల్ ఉస్మానియా కళాశాల ఇగ్నో అధ్యయన కేంద్రానికి చెందిన ఆరిఫా దూదేకుల అను విద్యార్థి బి.ఎ.ప్రభుత్వ పాలనాశాస్త్రంలో హానర్స్ డిగ్రీని, ఆరాధన గులేరియ అను విద్యార్థి విజయవాడ సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల ఇగ్నో అధ్యయన కేంద్రం ద్వారా బి.ఎస్సి.నర్సింగ్ కోర్సును, మూడవ విద్యార్థి డాక్టర్ గాయత్రి అర్పిత తిరుపతి ఎస్‌వి ఆర్ట్స్ కాలేజ్ ఇగ్నో అధ్యయన కేంద్రం ద్వారా పి. జి. డిప్లమా ఇన్ యానిమల్ వెల్ఫేర్ కోర్సులో దేశ వ్యాప్తంగా అత్యున్నత ప్రతిభ ను కనబరిచి అత్యధిక మార్కులను సంపాదించి బంగారు పతకాలను సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులకు బంగారు పతకాలు రావడం పట్ల విజయవాడ ప్రాంతీయ కేంద్రం సంచాలకులు డాక్టర్ కె.సుమలత, ఉప సంచాలకులు డాక్టర్ బి.ప్రసాద్ బాబు అభినందనలు తెలిపారు.

పతకాలను అందుకుంటున్న ఇగ్నో విద్యార్థిని

నేత్ర సంరక్షణ పట్ల అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విద్యా సంవత్సరం త్వరలో ముగుస్తుండడం, విద్యార్థులు అందరు తమ ఫైనల్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సందర్భంగా వారు కళ్ళ సంరక్షణ గురించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ అర్థమాలజిస్ట్ డాక్టర్ కష్ణ ప్రియ తెలిపారు. నగరంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలలో మంగళవారం కంటి జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కృష్ణప్రియ మాట్లా డుతూ విద్యార్థులు ఒత్తిడితో శ్రద్ధ వహించక పోవటం, కళ్ళు అత్యంత విలువైనవిగా గుర్తించక పోవటం జరుగు తుందన్నారు. విద్యార్థులు డిజిటల్ విధానంలో స్క్రీన్ చూస్తూ అభ్యసించటం వలన, ఎక్కువ సమయం పుస్తకాలు ఒత్తిడితో చదవటం వలన కంటికి ఎంతో అలసట ఇబ్బంది కలుగుతుందన్నారు. దీని ఫలితంగా కళ్ళు పొడి బారటం, తల నొప్పి రావటం, దృష్టిలో అస్పష్టత పార్శ్వ నొప్పి (మైగ్రెన్) లక్షణాలు విద్యార్థులను తల్లితండ్రులను ఆందోళనకు గురి చేస్తాయన్నారు. కంటి ఒత్తిడి నివారణకు అవసర కాలంలో ఎక్కువ సమయం చదువు కోవటానికి విద్యార్థులు నేత్ర ఆరోగ్య సంరక్షణకు సంబంధించి వివిధ భద్రత అంశాలను పాటించాలన్నారు. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో వాటిని చూడటం, తరచూగా రెప్పవేయడం, సరైన స్థానం నిర్వహణ, డిజిటల్ పరికరాల వినియోగం పరిమితం, ఎయిర్ కండిషనింగ్ కు ఎదురుగా వుండకుండా తదితర జాగ్రత్తలు తీసుకోవాలని

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఐదు వాసవి క్లబ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక రుక్మిణి కష్ణ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులుగా నాళ్ళ కృష్ణారావు, కార్యదర్శిగా మైలవరపు కష్ణారావు, కోశాధికారిగా నాళ్ళ వెంకట సతీష్, వనిత సమైక్యత క్లబ్ అధ్యక్షురాలుగా రాయల నాగచంద్రకళ, కార్యదర్శిగా గజ్జల శ్రీదేవి, కోశాధికారిగా గోండెల స్రవంతి, యువసేన క్లబ్ అధ్యక్షులుగా దారా దిలీప్, కార్యదర్శిగా గుర్రం పవన్ కుమార్, సీనియర్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షులుగా నాళ్ళ సూర్యప్రకాశరావు కార్యదర్శిగా సముద్రాల పుల్లమ్మ, తదితర పదవులకు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంచర్ల శశికళ, ఆర్యవై శ్య సమాజ అధ్యక్షులు గుడిమెట్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కాంట్రాక్టర్ చలసాని సతీమణికి నివాళి

ప్రజాశక్తి విస్సన్నపేట: : స్థానిక ప్రముఖ కాంట్రాక్టర్ చలసాని వెంకటేశ్వరరావు సతీమణి విజయలక్ష్మి గుండెపోటుతో అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సేవల దేవదత్తు, అమరావతి ఉద్యమ నేత కొలికపూడి శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. నెక్కలపు శ్రీనివాసరావు, కవులూరి రాజా, నెక్కలపు నాగమణి, దమ్మలపాటి సాంబశివరావు, ఎన్‌టి.వెంకటేశ్వరరావు, కోలేటి రంగారావు, నందమూరి శ్రీరామచంద్ర, జాన్ బ్రిటాన్స్, జాన్ బాబు తదితరులు నివాళులర్పించారు. ఆమె పార్థివదేహాన్ని చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ అండ్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌కు దానం చేశారు.

వాలంటీర్లకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక మండల కేంద్రంలో ఎంపిపి వనజాక్షి రాజేష్ ఆధ్వర్యంలో మండల గ్రామ వాలంటీర్ల సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డుల ప్రదా నోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరువూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాసు సుధారాణి దంపతులు పాల్గొన్నారు. ఎంపిడిఒ విజయ కుమారి మాట్లాడుతూ విస్సన్నపేట మండలం మొత్తం మీద 313 మంది వాలంటీర్లు గానూ 303 మంది వాలంటీర్లకు అవార్డులు వచ్చాయని సేవా వజ్ర అవార్డు సచివాలయం పరిధిలోని వాలంటీర్ అజీర రాజగోపాల్‌కు దక్కిందని, మిగిలిన వాలంటీర్లలో 5 సేవా రత్న, 297 సేవా మిత్ర అవార్డులు వచ్చాయని తెలిపారు. వాలంటీర్లకు ప్రశంస పత్రాలు, శాలువాలతో సత్కరించారు. తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, రైతు సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి, కెడిసిసి డైరెక్టర్ భూక్య రాణి, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ది లీడర్ అవార్డు గ్రహీత ప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ది ఫ్యూచర్ లీడర్ ఫౌండేషన్ (చైతన్య కాలేజ్ ఐఐటి అకాడమీ) నందిగామ వారు వివిధ రంగాల్లో విశిష్టమైన కృషి చేసిన వారికి ది లీడర్ అవార్డు, ప్రశంస పత్రం, పారితోషికంతో సత్కరిం చారు. ఇందులో భాగంగా మంగళవారం తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న తూములూరి ప్రసాద్ బాబు సామాజిక సేవ రంగంలో ది లీడర్ అవార్డు అందుకున్నందుకుగానూ గండ్రాయి ప్రాథమిక పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెలవెల్లి రమేష్ బాబు చేతుల మీదుగా ప్రసాద బాబుని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రిసార్స్ పర్సన్స్ బియ్యల రామారావు, మూర్తి, కొండయ్య చారి, పాపారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

జర్నలిస్టులపై దాడికి నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన హత్యాయత్నం, కృష్ణాజిల్లాలో కృష్ణ ఇసుక రీచ్‌లో ఈనాడు విలేకరి పరమేశ్వర్‌పై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా మంగళవారం పట్టణంలో ఎపిఎంపిఎ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని సత్యనారాయణ పురంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పాత్రికేయులు ప్రదర్శనగా ప్రతికా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలని, ఈనాడు, ఆంధ్రజ్యోతి విలేకరులపై జరిగిన దాడులను ఖండించాలని నినాదాలు చేస్తూ బలుసుపాడు జంక్షన్, నెహ్రూ చౌక్, రాజీవ్ చౌక్, ఎన్టీఆర్ సర్కిల్ మీదగా తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎంపీఏ జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మెటికల శ్రీనివాసరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వంశీ, బి రాంబాబు, బి సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



నిందితులపై కేసు నమోదు

ప్రజాశక్తి - తిరువూరు : ఆయుధాలతో ముగ్గురిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చిన నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈనెల 17వ తేదీ రాత్రి బైపాస్ రోడ్డు కోకిలంపాడు సెంటర్ చర్చి ప్రాంతంలో అప్రోజ్, సయ్యద్, ఆరీఫ్‌లపై మహేష్ ఆచార్యులు, ఉడతా నరసింహ, శ్రీకాకు ళపు మహేష్ లు మారణ ఆయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. అప్రోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదుచేసి అరెస్టు చేశామని ఎస్‌ఐ తెలిపారు. ఆచార్యులు, అప్రోజ్‌లు మంచి స్నేహితులని, వ్యక్తిగత కారణాలతో వచ్చిన వారిమధ్య వచ్చిన గొడవ పెద్దది దాడికి దారితీసిందని ఎస్‌ఐ చెప్పారు. గుప్తనిధుల కోసం దాడి జరిగింద నేది అవాస్తవమన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - మైలవరం : రహదారిపై ఏర్పడిన గోతులను తప్పించబోయి ఆర్టీసీ బస్సు బైకును ఢీకొనడంతో భార్యాభర్తలకు గాయాలైన సంఘటన ఎన్టీఆర్ జిల్లా వెల్లటం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం జి.కొండూరు మండలం గంగినేనికి చెందిన భార్యాభర్తలైన ఇంట్ల మల్లయ్య, పద్మ ద్విచక్ర వాహనంపై మైలవరం మీదుగా విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరు తాడేపల్లి వెళ్తున్నారు. మైలవరం దాటిన తర్వాత వెల్లటం గ్రామ సమీపంలో విజయవాడ నుండి మైలవరం వస్తున్న ఆర్టీసీ బస్సు రహదారిపై ఏర్పడిన గుంతలను తప్పించబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ఘటనలో రహదారిపై పడిన మల్లయ్య పద్మలకు గాయాలయ్యాయి. వీరిద్దరిని 108 వాహనంలో మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మల్లయ్య ఇచ్చిన వివరాల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ హరిప్రసాద్ తెలిపారు.

30 కుర్చీలు వితరణ

చందర్లపాడు : మండలంలోని పున్నవల్లి గ్రామంలో మంగళవారం పున్నవల్లి గ్రామవాసి అయిన పోరుగండి పుల్లారావు సుమారు రూ.పదివేలు తన సొంత ఖర్చులతో 30 కుర్చీలను స్థానిక గ్రామపంచాయతీకి గ్రామ సర్పంచ్ డాక్టర్ కోట మోహనరావు ఆధ్వర్యంలో బహూకరణ చేశారు. పోరుగండి పుల్లారావు సేవా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమం చేయడాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. తన సొంత గ్రామమైన గ్రామ పంచాయతీకి కుర్చీలను బహూకరించడం ఆనందంగా ఉందన్నారు.

అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గాంధీ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పాత దుస్తులు పంపిణీ చేశారు. నందిగామకు చెందిన పలువురు అందజేసిన పాత దుస్తులు 50 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి అధ్యక్షులు పారేపల్లి సాయిబాబు, పబ్బతి జనార్దనరావు, శివకష్ణ,డ్రైవర్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు. ఎవరివద్దనైనా వాడని దుస్తులుంటే అందించగలరని, సమితి ద్వారా ప్రతీ నెలా రెండవ ఆదివారం పేదలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

నందిగామలో పాత దుస్తులు పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

రూ.12 కోట్లతో కలెక్టరేట్ అభివృద్ధి : కలెక్టర్

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాని, రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా కలెక్టరేట్ కాంపౌండ్ చుట్టూ రు.1.90 కోట్ల ముడా నిధులతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), ముడా చైర్ పర్సన్ బొర్ర వెంకట నాగదుర్గ లక్ష్మి భవాని, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ లతో కలసి మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో భూమి పూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ అవరణలో చుట్టూ ప్రహరీ కట్టాలని ఎప్పటినుండో అనుకుంటున్నమని వర్షాలకు ఆవరణలో పల్లంలో నీరు నిలిచి భవనాలు దెబ్బతింటున్నాయన్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ (డి ఏం ఎఫ్) నుండి అందరు ఏమ్మేల్యేలను అడుగగా వారు అంగీకరించడంతో, 4 కోట్ల వరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడ)లో మరికొన్ని ఫండ్స్ వుండటంతో గౌరవ శాసన సభ్యులను కోరగా వెంటనే 2 కోట్ల నిధులు యివ్వడానికి అంగీకరించారన్నారు. ఈ గోడ నిర్మాణానికి 2 కోట్ల నిధులు ఇచ్చిన పేర్ని నానికి కలెక్టర్ కతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు తాగునీరు టాయిలెట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించే నిమిత్తం ముందుగా ప్రహరీ ప్రాముఖ్యం కాబట్టి ఈ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. వార్డు, గ్రామ సచివాలయం వచ్చిన తర్వాత ఉద్యోగులు బాగా పెరిగారని, అందరినీ ఒకచోట వుంచి మీటింగ్ పెట్టడానికి లేదా శిక్షణ ఇవ్వడానికి సరియైన స్థలం లేకపోవడంతో డిఆర్డిఏ నిధులు 5 కోట్లతో ఆ భవనాన్ని కూడా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా కలెక్టరేట్ అభివద్ధికి 12 కోట్ల వరకు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శీలం భారతి, బందరు ఆర్డఓ ఎం వాణి, ఆర్అండ్బి ఈఈ కే.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-కంకిపాడు: మండలంలోని గొడవర్రు గ్రామంలో పేకాట స్థావరంపై కంకిపాడు ఎస్సై సందీప్ మెరుపుదాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశారు. గొడవర్రు గ్రామంలో ఒక వ్యక్తి ఇంటిలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.57,250 నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఎఇ కృష్ణనాయక్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు: రానున్న వేసవిలో విద్యుత్ సిబ్బంది, కార్మికులు సమన్వయంతో సంస్థకు సహ కరించి మెరుగైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు డి కృష్ణనాయక్ అన్నారు. జూనియర్ లైన్మేన్ గ్రేడు- 2లకు టీఏ బిల్స్ మంజూరు చేయటం పట్ల కతజ్ఞతా పూర్వకంగా విద్యుత్ కార్మికుల సంఘాల నాయకులు మంగళవారం డివిజినల్ ఇంజనీరును కలసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థలో సిబ్బంది, కార్మికులు సమ న్వయంతో పనిచేసి విద్యుత్ కార్మికులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. సిబ్బంది, కార్మికులకు సమస్యలు పరిష్కారం కోసం ప్రతినెలా 3వ శనివారం తన కార్యాలయంలో తెలియజేస్తే తగిన విదంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక సంఘాల నాయకులు సీహెచ్ ఎస్వజీ శ్రీనివాసరావు, జి సుబ్రమణ్యం, ప్రసాదబాబు, కేడీఎస్ రాజు, మోహన్రావు, సుబ్బారావు, గురునాథప్రసాద్, ప్రభాకరరావు, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎఇని సత్కరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

'ఉపాధి కార్మికుల వేతనాలు పెంచాలి'

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలంలో ఉపాధి కార్మికుల పనులను గన్నవరం మండల జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజ్‌బెత్ రాణి మంగళవారం పరిశీలించారు. ధరలు పెరిగాయని కూలి కుడా రోజుకు రూ.250 కూడా పడటం లేదని, తక్కువ కులి పడటంతో ఉపాధి పనులకు ఎక్కువ మంది రావటం లేదని కూలీలు ఆమెకు చెప్పారు. దానిపై ఎలిజా బెత్ రాణి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు చెప్పిన దానిలో నిజం ఉందని ఈ విషయాన్ని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అర్జీ పంపుతానని వారికి హామీ ఇచ్చారు. అలాగే ఉదయాం 10 గంటలకే ఎండ భాగావేడి ఎక్కువగా ఉండి కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌కి తెలియ జేస్తానన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎపిఒ సత్యప్రియ, ఎఫ్ఎ ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు గ్రామంలో వైసిపికి చెందిన మెరుగుమాల రాము, కొలుసు శ్రీనివాసరావు, ఇందిరమ్మ కాలనీకి చెందిన కాశీ, రజకుల బజారులోని 30 కుటుంబాల వారు పెడన నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలో మంగళవారం టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, గోపి నాగబాబు, ఎన్ఎ బేగ్, కాసగాని శ్రీనివాసరావు, శయన సోమయ్య, గోరిపర్తి ఫణి, యర ప్రసాద్, అబ్దుల్లా బేగ్, రావి సత్యనారాయణ, బచ్చుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేయాలి'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: అంగన్వాడి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ విజయ ఫ్లోరెన్ సూచించారు. మండలంలోని వడ్లమన్నాడు శివారు నక్కలపాలెం గ్రామంలో నాడునేడు కార్యక్రమంలో రూ.15 లక్షలతో నిధులతో నిర్మితమవుతున్న అంగన్వాడి భవనాన్ని మంగళవారం ఆమె పరిశీలించి మాట్లాడుతూ అంగన్వాడి భవనం నిర్మాణం జరుగుతున్న కారణంగా అద్దె భవనంలో అంగన్వాడి కేంద్రం నిర్వహణ చేయడం జరుగుతుందని అన్నారు. నిర్మాణం త్వరగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాణి, అధికారులు పాల్గొన్నారు.

17వ రోజుకు పల్లెబాట

ప్రజాశక్తి-పమిడిముక్కల: మండలంలోని వేల్పూరు, హనుమంతపురం, ముల్లపూడి గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమం 17వ రోజు సాగింది. ఈ సందర్భంగా పామర్రు టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమారరాజా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగమనేని రామారావు, రాజులపాటి శ్రీనివాసరావు, నాగళ్ల సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, తోడేటి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం: టిడిపి హయాంలోనే గన్నవరం నియోజవర్గంలో హెచ్‌సిఎల్ఎల్, వీరపనేనిగూడెంలో లైలాండ్ కంపెనీ బాడీ బిల్డింగ్ కంపెనీ, మల్లవల్లిలో అనేక కంపెనీలు తీసుకొచ్చారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా తెలిపారు. మంగళవారం గన్నవరం ప్రాంతంలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టిసీమ అభివృద్ధి వల్లే రైతులు నేడు సుఖంగా ఉన్నారని చెప్పారు.

వీరమ్మతల్లి గ్రామోత్సవం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరులో మంగళవారం వీరమ్మతల్లి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తిరునాళ్లలో భాగంగా ఆదివారం రాత్రి మెట్టినింటి నుంచి బయలుదేరిన అమ్మవారు వేలాదిగా తిరుగుగండ దీపాల భక్తులు వెంటరాగా రాత్రంతా పట్టణ వీధుల్లో ఊరేగారు. తిరుగుగండ దీపాల యాత్రికులు అమ్మవారిని స్మరించుకూంటూ మొక్కుబడి తీర్చుకున్నారు. పల్లకిలో ఊరేగుతున్న అమ్మవారికి బిందెలతో నీరుబోసి హారతులతో స్వాగతం పలికారు.

మోపిదేవి ఆలయంలో ఎంపి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవిలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పార్లమెంటు ప్యానెల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన మిథున్ రెడ్డికి అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్వాగతం పలికారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మిథున్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే రమేష్ బాబు, చక్రధరరావులు స్వామి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), సర్పంచ్ నందిగం మేరీ రాణీ, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, పిఎసిఎస్ చైర్మన్ ఆది రాంబాబు, రావి రాంప్రసాద్, ఆర్ వెంకటరమణ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మాచమ్మ మృతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్ అలపాటి మాచమ్మ (93) వృద్ధాప్యంతో మంగళవారం మృతిచెందారు. 1960లో పాల ఉత్పత్తిదారు సంఘ ఏర్పాటుకు కీలకపాత్ర పోషించడంతో పాటు గ్రామ సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి బాటలు వేసారని ఆళ్ల గోపాలకష్ణ కొనియాడారు. గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి అప్పటి రాజ్యసభ సభ్యులు దాసరి నాగ భూషణంతో మాట్లాడి ఎంపీ నిధులను మంజూరు చేయించిన ఘనత మాచమ్మకే దక్కుతుందన్నారు. గ్రామాభివద్ధికి ఆమె' స్ఫూర్తి అని సర్పంచ్ కసుకుర్తి రంగామణి కొనియాడారు. మాచమ్మ భౌతికకాయానికి ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, తెలుగురైతు నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు,సీపీఐ జిల్లా నాయకులు కొమ్మన నాగేశ్వరరావు,చలసాని వెంకటరామారావు, స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

భీష్మ ఏకాదశి వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ: వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేంచేసియున్న శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.

16వ వార్డులో రాము పర్యటన

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి జనసేన నాయకులతో కలిసి టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము మంగళవారం స్థానిక 16వ వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ - ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు కంచర్ల సుధాకర్, లింగం ప్రసాద్, వసంతవాడ దుర్గారావు, కొడాలి రామరాజు, ముల్లపూడి రమేష్‌చౌదరి, షేక్ ఇబ్రహీం, కొదమల గంగాధర్, సాయన రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అంకమ్మతల్లి ఉత్సవాలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ఆంకమ్మతల్లి వార్షిక ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమౌతాయని అలయకమిటీ సభ్యులు మంగళవారం తెలిపారూ.గురువారం ఉదయం అమ్మవారికి ప్రాతరాల ఆర్చన, గుగాస్నానుతో ఉత్సవాలు ప్రారంభమౌతాయని, తదనంతరం ప్రత్యేక అలంకరణ రెండవ రోజు గ్రామోత్సవం మూడవ రోజు అభిషేకాల అనంతరం మొక్కుబడులు చెల్లింపులతో ఉత్సవాలు ముగుస్తాంమని కమిటీ సభ్యులు కొండపావులూరి వెంకట బాబూరావు, తులసీరాంప్రసాద్, కొండపావులూరి మోహనక్కుమార్, హేమంత్ కుమార్ వివరించారు. మూడురోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు రాష్టం నలుమూలల నుండే కాక విదేశాల నుండి యాత్రికులు హాజరవుతారని తెలిపారు.

వేతనాల పెంపుపై హర్షం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పాఠశాల విద్యాశాఖ - రాష్ట్రసమగ్ర శిక్షలో పార్ట్ టైం ఇన్స్టక్టర్ లకు మరియు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు 23 శాతం వేతనాలు పెంచుతూ రాష్ట్ర పథక సంచాలకులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, సమగ్ర శిక్ష పథక సంచాలకులకు రాష్ట్ర ఆర్ట్ క్రాఫ్ట్ పిఇటి యూనియన్ తరపున కృతజ్ఞతలను తెలియజేస్తున్నట్లు సిహెచ్ఎన్ దేవేంద్రరావు ప్రకటనలో తెలిపారు.

నెడ్‌కాప్ చైర్మన్‌గా రవికుమార్

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : రాష్ట్ర నూతన పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (నెడ్ క్యాప్) కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు వేల్పుల రవి కుమార్‌ను నియమిస్తూ ఆ సంస్థ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నియామకానికి సంబంధించి ఆ శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ ఈ రాష్ట్రంలోనే అత్యంత సీనియర్ నాయకులు అనేక సంవత్సరాలుగా వైఎస్ఆర్ కుటుంబానికి వీరాభిమానిగా ఉన్నారు. నియోజకవర్గంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తన సతీమణి వేల్పుల పద్మ కుమారిని గెలిపించుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎంపి మిథున్ రెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను పార్లమెంటు సభ్యులు, మరియు లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. మరో ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ జంకే వెంకట్ రెడ్డి దుర్గమ్మ ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు

ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి హైవె ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈనెల 21వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2గంటల) పాటు భవానీపురం పరిధిలోని వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్, హైవే రోడ్ వెంకటేశ్వర ఫౌండ్రి నుండి స్వాతి థియేటర్ వరకు, ఆశ్రమం రోడ్, బేతపూడి అరుణకుమారి రోడ్, బాజీబాబా మందిరం రోడ్, సభాపతి రోడ్, ఔట్ ఏజెన్సీ మరియు మీరా సాహెబ్ రోడ్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దుర్గమ్మకు ఐదు వెండి గిన్నెలు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి కోతాడ, కొదాడకు చెందిన నీల సత్యనారాయణ, అరుణ దేవి మరియు కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారి నివేదన నిమిత్తం 2903 గ్రాములు బరువు గల ఐదు వెండి గిన్నెల నివేదన పాత్రను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మంగళవారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా చైర్మన్ శ్రీ అమ్మవారి ప్రసాదం. శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

'రాష్ట్రాభివృద్ధికి ఓటు వెయ్యండి'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అప్పుల ఆంధ్రప్రదేశ్ నుంచి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలంటే ప్రజలు తప్పకుండా జనసేన టిడిపికి ఓటు వేయాలని జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో 42వ డివిజన్‌లో మంగళవారం మహేష్ పర్యటించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం అప్పులపాలు చేసిందని విమర్శించారు. మీడియాపై దాడులకు వైసిపి నాయకులు తెగపడటం దారుణమని అన్నారు. 42వ డివిజన్ జనసేనఅధ్యక్షురాలు తిరుపతి అనూష మాట్లాడారు.

పేటలో ఓట్ 'సిబిఎన్'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర భవిష్యత్తుకు మీ తొలి ఓటే అతి కీలకమని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఎస్‌వివిఎస్ కళ్యాణమండపంలో తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తన మొదటి ఓటు సిబిఎన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కోర్టు కానిస్టేబుల్‌కు రివార్డు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.నాగేశ్వరావును మంగళవారం ఎసిపి డాక్టర్ రవి కిరణ్ ఘనంగా సత్కరించి రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో చాలా కేసులను ఛార్జ్‌షీట్ కోర్టులో ఫైలచేసి 1200 పైనే సీసీ నెంబర్లు కోర్టు వారి ద్వారా తీసుకొని ఎక్కువ కేసులను త్వర త్వరగా పరిష్కరించటంలో చిల్లకల్లు ఎస్ఐ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఎం.నాగేశ్వరరావు చాలా కృషి చేశారని అందుకే వారికి ఈ రివార్డు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. డిజిపి చేతులకు మీదగా కామెండెషన్ డిస్క్‌మెడల్ కూడా అందజేయనున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్, పెనుగంచిప్రోలు ఎస్ఐ రాంబాబు, వత్సవాయి ఎస్సై అభిమన్య తదితరులు పాల్గొన్నారు.

రివార్డును అందజేస్తున్న దృశ్యం

నాదెండ్లను కలిసిన గయాజుద్దీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్ పర్సన్ నాదెండ్ల మనోహర్‌ను జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం తెనాలిలోని నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో ఆయనను గయాజుద్దీన్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కష్టి చేస్తానని గయాసుద్దీన్ వివరించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిస్థితులను కూడా నాదెండ్ల మనోహర్‌కు గయాజుద్దీన్ వివరించారు.

నాదెండ్ల మనోహర్‌ను సత్కరించిన గయాజుద్దీన్

సేవా కార్యక్రమాలు ముదావహం

ప్రజాశక్తి - కంచికచర్ల : వివాహాలు పెళ్లిరోజులు పుట్టినరోజులు వంటి శుభ కార్యాలలో, విందులు వినోదాలు తదితర ఆడంబరాల కార్యక్రమాలకు చేసే భారీ ఖర్చులో కొంత తగ్గించుకొని పేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో ముదావహమని కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు అన్నారు. కంచికచర్లకు చెందిన జర్నలిస్టు నన్నపనేని వెంకట దుర్గారావు తన కుమార్తె శ్రీ తేజ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం ఆయన స్వగృహం వద్ద, కంచికచర్ల గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు అందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ సునీత, ఉపసర్పంచ్ సురేష్ బాబులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు చేసే సేవలు మరువలేని అన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులందరికీ, పంచాయతీ సిబ్బందికి దుర్గారావు నూతన వస్త్రాలు బహూకరించటం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వేల్పుల శ్రీనివాసరావు, కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు, పాత్రికేయులు లంకోజు నాగమల్లేశ్వరరావుతో పాటు నన్నపనేని శివ నాగేశ్వరరావు, కొమ్మినేని వెంకట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలు అందజేస్తున్న దుర్గారావు

సంక్షేమ పథకాల వారధులు వాలంటీర్లు

ప్రజాశక్తి- నందిగామ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వారధులు వాలంటీర్లే నని, వారి సేవలు వెలకట్టలేనివని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల డా"బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం లో పాల్గొని ఉత్తమ అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు సేవారత్న - సేవ మిత్ర పురస్కారాలను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కుల, మత, రాజకీయాల అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ఫలాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 2,33,719 మంది వాలంటీర్లకు రూ. 243.34 కోట్ల నగదు పురస్కారాలను అందిస్తున్నట్లు చెప్పారు. వాలంటీర్ సంతోషి పాటు మరి కొంతమంది వాలంటీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ జగన్మోహన్‌రావు

ఉత్సాహంగా తిరుపతమ్మ రంగుల మహోత్సవాలు

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాల్లో భాగంగా అమ్మవారు స్వామివారు పరివార దేవతలు రంగుల ఉత్సవాలను ముగించుకుని మంగళవారం ఉదయం పెనుగంచిప్రోలు ఆలయానికి చేరుకున్నాయి. వివిధ రకాల గజపూల మాలలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలం కరణలతో శోభాయమానంగా అలంకరించిన అమ్మవారి రథంపైకి స్వామివారిని, అమ్మవారిని సహ దేవతామూర్తులను తీసుకు వచ్చి గ్రామానికి చెందిన రైతులు ఎడ్లను రథానికి కట్టి ముందుకు నడిపించారు. ఈ రథోత్సవం వెంబడి సన్నాయి రాగాలు, కోలాటం, వివిధ రకాల వేషధారణలు ఆడవి కొమ్ముల నృత్యాలతో భారీ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నాయి. దీంతో రంగుల మహోత్సవాలు పూర్తయ్యాయి. 23 నుంచి 27వ తేదీ వరకు అమ్మవారి పెద్ద తిరునాళ్ళ ప్రారంభం కానున్నాయి. 23వ తేదీ ఉదయం అఖండ జ్యోతి స్థాపన, శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవం భక్తి, శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్స్ ద్వారా ప్రత్యక్షంగా ప్రచారమవుతుంది. తిరిగి మంగళవారం ఉదయం ఆలయంలో జరిగే పూర్ణాహుతి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ కార్యనిర్వాహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న పలువురు అధికారులు

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం, కంభంపాడు గ్రామంలో జాతీయ టిడిపి అధ్యక్షులు అండ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈ రోజు బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఒక్కసారికే విసిగి వేసారి పోయారని ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు. తాతయ్య ఇంటింటికి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి బాండ్లను అందజేశారు. అనంతరం గ్రామంలో మంద బాబు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు.

మెగాజాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్ సహకారంతో ఈ నెల 22 ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం 5 గంటల వరకు జగ్గయ్యపేట పట్టణంలో శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరగబోయే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంగళవారం టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ నిరుద్యోగ రహిత జగ్గయ్యపేట నియోజక వర్గంగా చూడడమే ప్రధాన లక్ష్యంగా చూడాలని, మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, చింతా వెంకటేశ్వరరావు (బుల్లి), కాశినీడి బుజ్జిబాబు, చిరుమామిళ్ల కృష్ణ, లోకల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి - నందిగామ : అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభ కవరేజికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసిపి కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నందిగామ ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. నందిగామ ఆర్‌డిఒకు జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఫోటో జర్నలిస్ట్‌పై దాడిని ఖండిస్తూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి డబ్ల్యుజెఎఫ్, జర్నలిస్టు సంఘాల నాయకులు ఆకుల వెంకట నారాయణ, ది న్యూ ఇండియా జర్నలిస్ట్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్, ఎ పి యు డబ్ల్యు జె నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందని జగనన్న ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో 110 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల స్థలాలు ఇంకా కేటాయించని పరిస్థితి ఏర్పడింది. ఇబ్రహీంపట్నంలో జగనన్న ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టాలు తీసుకున్న వారికి ఇప్పటివరకు స్థలాలు చూపించకపోవడంతో పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇబ్రహీంపట్నంలో స్థలం లేదని ఈలప్రోలు వద్ద స్థలం ఇస్తామని కాలయాపన చేసుకుంటూ వచ్చారు అధికారులు. ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ అవుతుండడంతో పట్టాలు తీసుకున్న వారు సచివాలయం వద్దకు వెళ్లి తమ గోడు వెల్లడించారు. స్థలాలు చూపించక పోవడంతో ఆన్లైన్ అవటంలేదని స్థలాలు తీసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ అవుతుందని తెల్పి చెప్పారు. ఈ మధ్యకాలంలో ఈలప్రోలు తీసుకువెళ్లి లబ్ధిదారులే హద్దు రాళ్లు తెచ్చుకోవాలని త్వరలో సర్వేయర్ వచ్చి తమకు స్థలాలు అప్పగిస్తారని చెప్పారు. అది ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదు. దీంతో బాధితుల ఆందోళన మొదలైంది. అందరికీ రిజిస్ట్రేషన్లు అవుతున్నప్పటికీ తమకు స్థలాలు చూపలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కొండలు పిండి... అక్రమార్జన దండి !

మట్టిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలంలో గ్రావెల్ అక్రమ తవ్వకా లను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫల మయ్యారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. నిత్యం వందల లారీల్లో విజయవాడ, గుడివాడ పరిసర ప్రాంతాలకు మట్టి తరలిస్తూ రూ.కోట్లు కొల్లగొడుతు న్నారని పేర్కొంటున్నారు. అయినా రవాణాకు అడ్డు కట్టపడటం లేదని, ఇకనైనా ఉన్నతాధికారులు గ్రావెల్ మాఫియా దందాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. రెవెన్యూ పరిధిలోని ముస్తాబాద-పురుషోత్తపట్నం మధ్య కొండపావులూరు సరిహద్దులో సర్వే నెం. 880లో సుమారు 250 ఎకరాల కొండ ప్రాంతం ఉంది. ఇక్కడ గతేడాది ఇద్దరు నేతల కనుసన్నల్లో మట్టి తవ్వకాలు జరిగాయనే విమర్శ ఉంది. ఇది తెలిసి అప్పట్లో జిల్లా మైనింగ్ అధికారులు స్పందించారు. తనిఖీలతో హడావుడి చేశారు. సెప్టెంబరు 26న మూడు భారీ పొక్లెయిన్లు, మరో మూడు టిప్పర్లు స్వాధీనం చేసు కున్నారు. బాధ్యులకు జరిమానా కూడా విధించారు. అనంతరం వాహనాలను తిరిగి అప్పగించారు. కొన్నాళ్లపాటు కొండ ప్రాంతంలో తవ్వకాలు నిలిపే శారు. తాత్కాలిక విరామం అనంతరం మళ్లీ యంత్రాల చప్పుళ్లు కొన్నాళ్లుగా మొదల య్యాయి. ఎన్నికల సమయం సమీపిస్తుండ టంతో అధికారులు తీరిక లేకుండా గడుపుతు న్నారు. ఇదే అదునుగా అందినకాడికి తవ్వేద్దాం' అన్నట్లు కొందరు మళ్లీ మట్టి తవ్వ కాలు అక్రమంగా చేపడుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ తరలించి రూ. కోట్లల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్క డెందుకు తవ్వకాలు జరిపిస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే.. ఓ నేత పేరు చెప్పి విషయాన్ని దారి మళ్ళిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారని రైతులు చెబుతున్నారు.గన్నవరం ప్రాంతంలో దందాపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది.

గ్రావెల్ లారీల దూకుడుతో ప్రమాదాల భయంతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సి వస్తోందని ముస్తాబాద, పురుషోత్తపట్నం, గన్నవరం ప్రాంత వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. తనిఖీలు చేపట్టి మట్టి లారీల వేగానికి కళ్లెం వేయాలని వారు కోరుతున్నారు. స్థానిక ప్రాంతాలతో పాటు కొండపావులూరు, గొల్లనపల్లి పరిసరాల్లోనూ కొనసాగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రొక్లెయిన్ల సాయంతో మట్టి తవ్వకాలపై బెదిరింపులకు దిగుతున్నారన్న స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. గన్నవరం పరిసర ప్రాంతాల్లో అధికారికంగా మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతుల్లేవని అధికారులు తెలిపారు. ఎలాంటి అనుమతుల్లేకున్నా యథేచ్ఛగా సాగుతున్న మట్టి దందాపై రెవెన్యూ, మైనింగ్ శాఖల ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

మంటాడలో వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-పమిడిముక్కల

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ అన్నారు. మంగళవారం మంటాడ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాలాజీ, డాక్టర్ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానది రేవులో బాంబుల అలజడి

మత్స్య సంపద తరలిపోతోందని పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-కోడూరు: మత్స్యకారులకు జీవనోపాధిగా ఉన్న కృష్ణానది రేవులో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు బాంబులు వేసి చేపలను చంపి వేస్తున్నారని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన అగ్నికుల క్షత్రియులు కోడూరు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ ఘటన మీద స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అగ్నికుల క్షత్రియ సొసైటీ ప్రెసిడెంట్ కొప్పనాతి పరశురామయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి కూడా విశ్వనాథపల్లి రేవులో రాత్రి వేళల్లో బాంబులు వేసి మత్స్య సంపదను చంపేస్తున్నారని, వేటనే నమ్ముకుని జీవిస్తున్న మమ్ములను ఈ విధంగా కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు బాంబులు వేయడం వల్ల మత్స్య సంపద మొత్తం దెబ్బతినడం జరుగుతుందని, మత్స్య సంపద కూడా తరలిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. అధికారులు స్పందించి రేవులో బాంబులు వేసే వారిని

గుర్తించి గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్సై శిరీష కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ నాయకులు కొప్పనాతి ఆదిశేషు, కోప్పనాతి సుధాకర్, కొప్పనాతి వెంకటేశ్వరరావు, రామాను మల్లికార్జునరావు, కోప్పనాతి శ్రీరామమూర్తి, కొప్పనాతి తులసి రామయ్య, గోవిందు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే చలో విజయవాడ

కృష్ణాజిల్లా ఐక్య కార్యాచరణ సమితి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని లేకుంటే చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తాం అని జిల్లా జేఏసీ అధ్యక్షులు, ఉల్లి కష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న డిఎ బకాయిలు చెల్లించాలని,ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండిగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, 30 శాతం ఫిట్మెంట్ తో 12వ పిఆర్సి ప్రకటించాలని, జిపిఎస్, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఏ సి ఇచ్చిన పిలుపు మేరకు కష్ణాజిల్లా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జెఎసి చైర్మన్ ఉల్లి కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఈ రాష్ట్రం ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్లు బకాయి ఉందని ఆ బకాయిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేస్తామని హామీ ఇచ్చి ఐదు సవంత్సరాలు అయిన హామీని అమలు చేయలేదన్నారు.అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 13 వేల జీతంతో చాలీచాలని పరిస్థితిలో జీవితాన్ని కొనసాగిస్తున్నారని, కాబట్టి వారికి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మధ్యంతర భతి 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బులకు కూడా గ్యారెంట్ లేకుండా పోయిందన్నారు. ఉద్యోగులతో పాటు పెన్షనర్లను కూడా ఈ ప్రభుత్వం తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తోందన్నారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేకుంటే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.కనకరావు, జె.లెనిన్‌బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏ.వి.ప్రసాద్, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖరరావు, ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లంకేష్, ఎపి ఎన్జీవోల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, మహిళ విభాగం కన్వీనర్ గౌరీ, ఎన్ఎంయు జిల్లా అధ్యక్షులు కె.వి. రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.హేమప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ధర్నా

ప్రజాశక్తి-అవనిగడ్డ: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడికి నిరసనగా అవనిగడ్డలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన జర్నలిస్టులు దివి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రెస్ క్లబ్ నుండి నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రెస్ క్లబ్ నుండి ర్యాలీగా వెళ్లి రాజీవ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మండలి కేశవకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, గడ్డిపాటి సుధీర్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ పెనుమాక సద్గుణరావు, ప్రైమ్ నైన్ బ్యూరో గరికపాటి వెంకట సాంబశివరావు, ఐజేయు సభ్యులు పెరవలి రవి, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కేయూ గగారిన్, అలపర్తి గోపాలకృష్ణ దివి జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి లీలా బ్రహ్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

'టెక్సాస్'కు గుడ్లవల్లేరు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రఖ్యాతిగాంచిన టెక్సాస్ ఇంస్ట్రుమెంట్స్ ఈ నెల 16వ తేదీన నిర్వహించిన ఆన్లైన్ క్యాంపస్ డ్రైవ్‌లో 8.6 లక్షల వార్షిక ఆదాయంతో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపికయ్యారు. టెక్సాస్ ఇంస్ట్రుమెంట్స్ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించగా రాష్ట్ర వ్యాప్తంగా పది ప్రభుత్వ, రెండు ప్రవేటు పాలిటెక్నిక్ లు ద్వారా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాల నుండి మొత్తంగా

1372 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులోనే గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ నుండి 280 మంది విద్యార్థులు ఈ డ్రైవ్ లో పాల్గొనగా, విద్యార్థుల వయస్సును బట్టి షార్ట్ లిస్ట్ చేయగా రాష్ట్ర వ్యాప్తంగా 1175 మంది విద్యార్థులను ఎంపిక చేసి రాత పరీక్ష నిర్వహించగా గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ నుండి 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, అకడమిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జివివి సత్యనారాయణ, ఇసిఇ విభాగాధిపతి సరోజినీ అభినందించారు.

ఆక్వా రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కోడూరు: మండల పరిధిలోని పిట్టల్లంక గ్రామంలో ఆక్వా రైతులకు ఆక్వా మత్స్య సాగుబడి కార్యక్రమము మంగళవారం కోడూరు మండలం మత్సశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మత్స్య సాగుబడి కార్యక్రమంలో భాగంగా పిట్టలంక పరిధిలోని బావిశెట్టి పులేందర్రావు చెరువు వద్ద నీటి పరీక్షలలో నాణ్యత ప్రమాణాలు పి.హెచ్, సిల్నిటి, ఆల్కలనిటి, హార్టినెస్, అమ్మోనియా, నైట్రేట్ ల గురించి విశదీకరించి, మొబైల్ ఆక్వాల్యాబ్ అవనిగడ్డ వారిచే నీటి పరిక్షలు చేసి రైతులకు క్షేత్ర స్థాయిలో రిపోర్టులు అందించి క్షేత్ర ప్రదర్శన చేయించడం జరిగిందని మత్యాశాఖ అభివద్ధి అధికారి వానపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్య సహాయకులు షేక్ మదర సా, ల్యాబ్ ట్నీషియన్ హేమలత, పిట్టలంక గ్రామ ఆక్వారైతులు రాజారావు, ప్రసాదరావు, హనుమంతురావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-కోడూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థ గొప్ప సాహసమని వారి సేవలు అనిర్వచనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం కోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండలంలోని వాలంటీర్లకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ

కార్యక్రమంలో రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహరావు, దివి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, కోడూరు సర్పంచ్ వెన్న షైనీ, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కొండవీటి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో అప్పటి నియోజకవర్గ టిడిపి కార్యాలయం పై గత సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన వైసీపీ నాయకులు, కార్యకర్తలు సృష్టించిన విధ్వంసానికి నిరసనగా మంగళవారం పాత పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, చలమలశెట్టి రమేష్‌బాబు, హరిబాబునాయుడు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి: పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు కల్పించాలని నియోజకవర్గ రీడింగ్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోల సమావేశం నిర్వహించారు డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ వద్ద విద్యుత్తు రాంపులు మంచినీటి వసతులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం వి మాధవరావు, డిప్యూటీ తాసిల్దార్ వాణి, ఆర్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ ఎంపిగా గొల్ల బాబూరావు ఎన్నిక పట్ల హర్షం

విజయవాడ : దళిత సామాజిక వర్గానికి చెందిన పాయకరావుపేట ఎంఎల్‌ఎ గొల్ల బాబూరావు రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికకావడం పట్ల ఇండియన్ అంబేద్కరిస్ట్ డాక్టర్స్ ఫెడరేషన్ (ఐఎడిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ హర్షం వ్యకం చేశారు. ప్రభుత్వ అధికారిగా ఉద్యోగానికి రాజీనామా చేసి మూడుసార్లు ఎంఎల్‌ఎగా గెలుపొంది ఇప్పుడు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికకావడం అభినందనీయమని డాక్టర్ తారక ప్రసాద్ పేర్కొన్నారు. గొల బాబూరావుకు రాజ్యసభకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మయ్యకు మాతృ భాషా పురస్కారం

ప్రజాశక్తి - విజయవాడ : సీనియర్ జర్నలిస్ట్, రచయిత అన్నవరపు బ్రహ్మయ్యకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక మండలి మాతభాష పురస్కారం లభించింది. ఈనెల 21న నాగార్జున విశ్వవిద్యాలయంలో సాంస్కృతిక మండలి చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. బ్రహ్మయ్య దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా వివిధ పత్రికలు, టెలివిజన్ ఛానళ్లలో పనిచేశారు. 1981 నుంచి 2004 మే వరకు ఈనాడు, ఆంధ్రజ్యోతి, మహానగర్, ప్రజాశక్తి దినపత్రికలలో వివిధ హోదాల్లో పనిచేశారు. 2005 జనవరి నుంచి ఇప్పటి వరకు తెలుగుతోరణం వార్తాపత్రికకు సంపాదకులుగా ఉన్నారు. దూరదర్శన్లో మోడరేటర్/యాంకర్‌గా అనేక చర్చా కార్యక్రమాల నిర్వహిస్తున్నారు. పలు వార్తా ఛానళ్లలో ప్రత్యేక విశ్లేషకులుగా చర్చల్లో పాల్గొంటున్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలపై విఎంసి కమిషనర్ చర్చ

ప్రజాశక్తి-విజయవాడ : పారిశుధ్య కార్మికుల సమస్యలపై విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం విఎంసి నూతన భవనంలోని మీటింగ్ హాల్లోసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సజన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 1 డాక్టర్ కే సురేష్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 2 డాక్టర్ వి రామకోటేశ్వరరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 3 డాక్టర్ సి.హెచ్ బాబు శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు, బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చుక్కపల్లి అరుణ్‌కుమార్ తదితరులు

.మరో సామాజిక విప్లవం ద్వారానే అసమానతలు లేని సమాజం : కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

ప్రజాశకి - విజయవాడ : ఉపాధి, సామాజిక రక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలలో అసమానతలను రూపుమాపేందుకు మరో సామాజిక విప్లవానికి నాంది పలికితేనే సంపూర్ణ సామాజిక న్యాయాన్ని సాధించగలుగుతామని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక హనుమాన్‌పేటలోని టీవీ భవన్‌లో ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్, మేరీస్ స్టెల్లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపటంలో విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ పి. విజయ బాబు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో అసమానతలు రూపుమాపుతాయన్నారు. మేరిస్ స్టెల్లా కళాశాల సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి సిస్టర్ సహాయ మేరి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక చైతన్యం, అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బిఎస్. కోటేశ్వరావు, దిశ పోలీస్ స్టేషన్ సిఐ ఎండి అహ్మదున్నీసా, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో ఆర్డినేటర్ అరవ రమేష్, జనశిక్షణ సంస్థాన్ చైర్మన్ నాగళ్ల విద్యా కన్నా, డైరెక్టర్ పూర్ణిమ, ప్రముఖ సంఘ సేవకులు చుక్కపల్లి అరుణ్ కుమార్, ప్రజా గాయకులు ఆర్.పిచ్చయ్య, బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ కోటి ప్రకాష్ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో విఎంసి కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-విజయవాడ : ఏఆర్‌ఓలందరూ తమ బిఎల్‌ఓలకు కొత్త ఓటర్ల దరఖాస్తులు నామినేషన్ చివరి 10 రోజుల ముందు వరకు చేసుకోవచ్చని 80 సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం ఆయన తన చాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 13 నుండి 19 వరకు వచ్చిన కొత్త ఓట్లు, కరెక్షన్లు, షిఫ్టింగ్ దరఖాస్తుల సంఖ్యను వివరించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, ఎస్ ఇ రామ్మోహన్, డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ పాల్గొన్నారు

సాయుధ దళాల నిధికి కెనరా బ్యాంక్ విరాళం

ప్రజాశక్తి - విజయవాడ : సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కెనరా బ్యాంక్ రూ.లక్ష విరాళం అందజేసింది. ఈ మేరకు బ్యాంకు ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు చేతుల మీదుగా విరాళానికి సంబంధించిన చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి-2022 కార్యక్రమం ద్వారా రూ.41.22 లక్షలను సమకూర్చి.. రాష్ట్రంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారున. భవిష్యత్తులోనూ జిల్లాను ఇదే విధంగా ముందు వరుసలో నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో కెనరా బ్యాంక్ విజయవాడ సర్కిల్ ఆఫీసు డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.హెచ్.వినయ్ కుమార్ ఆచార్య, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సూపరింటెండెంట్ వై.ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

25న హేతువాద అధ్యయన తరగతులు

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 25న స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఎపి హేతువాద అధ్యయన తరగతులు జరుగుతాయి. రాజ్యాంగం-పౌర హక్కులు, భాద్యతలు, హేతువాదం-శాస్త్రీయ దష్టి, మానసిక జబ్బులు-శాస్త్రీయ వైద్యం, నాస్తికత్వం - ఆవశ్యకత, వాస్తు -.శాస్త్రీయమా? వంటి అంశాలపై తరగతులను ఏర్పాటు చేశారు.

మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి విజయవాడ వారి కోర్టులో

ఇ.పి.నెం.86/2019
ఇన్
ఓ.ఎస్.నెం.1480/2014

బిట్వీన్:
దేసు సత్యనారాయణ ... డిక్రీ హోల్డర్ / వాది
మరియు
మల్లెమూడి శ్రీకాంత్
... జడ్జిమెంట్ డెటార్ / ప్రతివాది

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు సదరు జడ్జిమెంట్ డెటార్ / ప్రతివాది అయిన మల్లెమూడి శ్రీకాంత్ గారికి చెందిన ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.05-03-2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టు వారి సమక్షములో వేలం జరుప బడును. కావలసిన వారు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై శ్రీ కోర్టు వారి సమక్షములో వేలంపాట పాడుకొనవచ్చును. (వేలం షరతులకు లోబడి).

షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో దస్తావేజు నెం. 3439 /2008గా ది.17-11-2008వ తేదీన రిజిస్టర్ అయిన తనఖా దస్తావేజు దాఖలా ఖాళీ నివేశన స్థలమైన విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామ ఆర్.ఎస్.నెం.84/3 & 84/4లో చేరిన 193.6 చ.గ.ల ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** నాగమోతు అచ్చమ్మ గారి స్థలం, **దక్షిణం:** బజారు, **పడమర:** 12 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** మల్లెమూడి అరుణ కుమారి గారి ఆస్తి.

డిక్రీ హోల్డరు విలువ : రూ.15,48,800/-
అమీనా విలువ : రూ.13,00,000/-
మార్కెట్ విలువ : రూ.17,81,120/-
వేలం జరుగు తేది : 05-03-2024

ఒగ్గు గవాస్కర్, ఒగ్గు సుజాత, న్యాయవాదులు
5వ లైన్, న్యూ అయోధ్యనగర్,
విజయవాడ-03. సెల్: 92481 44399

ప్రకటన

నా క్లయింటు విజయవాడ, భవానీపురం, బ్రహ్మంగారి గుడి, డోర్ నెం. 76-16-604, కాపురస్తులు భీమన దుర్గాప్రసాద్ గారి భార్య భీమన శివపార్వతి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... కర్ణాటక, దర్వాడ్, కేష్వాపూర్, బెంగారి ఎక్స్‌టెన్షన్, ప్రీతి హోటల్ దగ్గర, సుల్ రోడ్డు, సంక్రాంతి న్యూ లక్ష్మీ లేఅవుట్ కాపురస్తులు కంటేపూడి జీవన్ కుమార్ గారి కంటేపూడి శ్రావణ్‌కుమార్ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింట్ క్రయము పొందుటకు ఏర్పాటు చేసుకొని కొంత మొత్తమును బయానాగా చెల్లించినారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి క్రయముపై ఎవరికైనను ఏ విధమైన అభ్యంతరములు, క్లెయిమ్‌లు, భాగలబ్ధి తగాదాలు, తనఖాలు, మనోవర్తి మరియు ఏ విధమైన లావాదేవీలున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా తగిన ఆధారాలతో లిఖితపూర్వకంగా రిజిష్టర్ పోస్టు తిరుగుటపా ద్వారా నాకు గాని, నా క్లయింటునకు గాని తెలియజేయగలరు. గడువులోపు ఏ విధమైన అభ్యంతరములు రాని యెడల షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి, నా క్లయింటు పేరున గాని, నా క్లయింటు కోరిన వారి పేరున గాని రిజిస్ట్రేషన్ పొందగలరు. దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములకు నా క్లయింట్‌కి ఎట్టి సంబంధం లేదు. అలానే బైండు చేయజాలవు.

షెడ్యూలు :
6వ షెడ్యూలు : కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా ఇబ్రహీంపట్నం మండలంలోని చిలుకూరు గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన చిలుకూరు గ్రామ రీసర్వే నెం. 90/1 దాఖలా పైన రెండు దస్తావేజులు రీత్యా విడివిడిగా సంక్రమించిన య. 3-50 సెంట్లు భూమిని ప్లాట్లుగా విభజించి చిలుకూరు గ్రామపంచాయతీ వారి నుండి తీర్మానం నెం. 31/ ది.16-7-2007గా అప్రూవల్ పొందిన ప్లాను దాఖలా ప్లాటు నెం.8 రుగా యుండి స్థలమునకు హద్దులు :
తూర్పు : అ.33-00లు వెడల్పు గల రోడ్డు అ. 40-0లు దక్షిణం : ప్లాటు నెం. 7 దాఖలా స్థలము అ. 58.6లు పడమర : ప్లాటు నెం.25 రు దాఖలా స్థలము అ. 40-0లు ఉత్తరం : అ. 33-0లు వెడల్పు గల రోడ్డు అ. 58-6లు
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 260లు లేక చ.మీ. 217.39ర్లు గల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును మాత్రము.
ది.20-02-2024
స్థలం : విజయవాడ.

మోతుకూరి వి.రామకృష్ణ
హైకోర్టు అడ్వకేట్,
విద్యాధరపురం, విజయవాడ-12.
ఫోన్ : 9494474639.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, ఉయ్యూరు
ఐ.ఎ. 415/2023 ఇన్ ఓ.యస్. 190/2022

బిట్వీన్ :
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, ఉయ్యూరు
రిప్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ ... పిటీషనర్
మరియు
1) చిగురుపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, తండ్రి : కృష్ణాజిరావు, డోర్ నెం. 3-39, పెనమకూరు, తోట్లవల్లూరు మండలం.
2) చిగురుపాటి శ్రీనివాస చక్రవర్తి (డైడ్)
... రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారు కోర్టువారిచే జారీ చేయబడిన నోటీసును రెస్పాండెంటుకు పేపరు ప్రకటన ద్వారా అమలు చేయుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులను జారీ చేసి రెస్పాండెంటు హాజరు అగుటకు పిటీషన్‌ను ది. 21-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన రెస్పాండెంటు స్వయంగా గానీ, వారి అడ్వకేటుగారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో పై తేదీన హాజరు కావలయును. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ రెస్పాండెంటు పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ **జి.ఎల్.ఎన్.వి.అప్పాజీ,**
తేది: 20-2-2024 **అడ్వకేటు, గుడివాడ.**

గ్రామపంచాయతీ కార్యాలయం, గోసాల
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 35/2024 **తేది : 19-2-2024**

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గోసాల గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను కాంట్రాక్టు లేబరు ఏజెన్సీ పద్ధతిపై తీసుకొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 28-2-2024వ తేదీ బుధవారం ఉదయం 11-00 గం.ల వరకు కార్యదర్శి గారిచే లేక వారి అనుమతి పొందిన వారిచేగాని పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం 12-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున టెండరు షరతులు టెండరు ఫారములు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

వ.నెం.	పనిపేరు	పనివార్ల సంఖ్య	టెండరు ధరావత్తు	కాలపరిమితి
1.	పారిశుధ్యం పనులు కొరకు	12	రూ.5,000/-	1-4-2024 నుండి
2.	ట్యాంకు ఆపరేటర్లు	5	అక్షరాల (ఐదువేల	31-3-2025 వరకు
3.	ఎలక్ట్రీషియన్, నిచ్చెన మోత	2	రూపాయలు మాత్రమే)	(ఒక సంవత్సర
4.	ట్రాక్టరు డ్రైవర్	1		కాలము)
	మొత్తము	**20 మంది**		

గమనిక : 1) నిధులు నిల్వలను బట్టి నెలకు ఒక పర్యాయము సొమ్ము చెల్లించబడును.
2) డిపాజిట్ చెల్లించని వారి టెండర్లు స్వీకరించబడవు.
3) పనిలో అనుభవము వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- సంగెపు శ్రీనివాసరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, గోసాల

సం/- కె.ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గోసాల

మొదటిపేజీ తరువాయి

వైసిపి మైలవరం ఇన్చార్జి మార్పు?

సాగింది. అయితే ఇప్పటి వరకు నూజివీడు టిడిపి ఇన్చార్జిగా ఉన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావును కాదని ఇటీవల వైసిపి వీడిన పెనమలూరు సిట్టింగ్ ఎంఎల్‌ఎ కొలుసు పార్థసారథికి ఇన్చార్జి బాధ్యతలు ఇస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో తనకు నూజివీడు టిడిపి టికెట్ దక్కే పరిస్థితి లేకపోవడంతో ముద్దరబోయిన బహిరంగంగానే కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం ఆయన వైసిపి పెద్దలతో వెళ్లి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డిని కలిశారు. ఈ నేపథ్యంలో మైలవరం వైసిపి ఇన్చార్జి బాధ్యతల నుండి తిరుపతిరావును తప్పించి ముద్దరబోయినకు ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతోంది. పట్టుమని 15 రోజులు గడవక ముందే యాదవ సామాజిక వర్గానికి చెందిన తిరుపతిరావు స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన ముద్దరబోయినకు టికెట్ ఇవ్వొచ్చని వైసిపి శ్రేణుల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తిరుపతిరావుకు సిఎంఒ నుండి పిలుపు వచ్చింది. దీంతో ఆయన సిఎంఒకు వెళ్లారు. ప్రస్తుతం మైలవరం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను చూస్తే ఇన్చార్జి మార్పు తప్పదని భావిస్తున్నారు. 1955 నుండి ఇప్పటి వరకు 14 సార్లు సార్వత్రిక ఎన్నికలు జరగగా 14 సార్లు ఒకే సామాజిక వర్గానికి (కమ్మ) చెందినవారే గెలుపొందుతూ వచ్చారు. 2014లో వైసిపి తరపున గౌడ సామాజిక వర్గానికి చెందిన జోగి రమేష్ పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జోగి రమేష్‌ను పక్కనపెట్టి నందిగామకు చెందిన వసంత కష్ణ ప్రసాద్ వైసిపి తరపున పోటీలోకి దించారు. ఆయన టిడిపికి చెందిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై గెలుపొందారు.

వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు జమ

మాట్లాడుతూ జిల్లాలో 363 మంది లబ్ధిదారులకు రూ.2.88 కోట్ల ఆర్థిక సహాయాన్ని వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫాల కింద అందజేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 5 విడతలుగా 2005 జంటలకు 15 కోట్లా 85 లక్షల 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని), డిఆర్‌డిఎ పీడీ పిఎస్‌ఆర్ ప్రసాద్, కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షంసున్నిసా, మాజీ మున్సిపల్ చైర్మెన్ షేక్ సిలార్ దాదా, సాంఘిక సంక్షేమ శాఖ పర్యవేక్షకులు బాబురావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

ఇప్పటివరకు అతీగతీ లేదన్నారు. ప్రభుత్వం వాయిదాలతోనే కాలంగడిపింది తప్ప ఒక్క సమస్యను కూడా సంతప్తికర స్థాయిలో పరిష్కరించలేదన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఉద్యోగులు పోరాడి సాధించుకున్న చట్టపరమైన ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కుదించివేసిందన్నారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులు చాలా దయనీయమైన పరిస్థితుల్లో జీవితం గడుపుతున్నారన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల వద్ద ప్రస్తావించినప్పుడు "వాళ్లంతా మావాళ్లే... వాళ్లని మేము బాగా చూసుకుంటాం" అంటూ ప్రగల్భాలు పలికారన్నారు. కానీ వాస్తవ పరిస్థితుల్లో వారి క్రమబద్ధీకరణ అంశం సచివాలయంలోని ఉన్నత స్థాయి ఉద్యోగులు వెలిబుచ్చిన అసాధ్యమైన సందేహాలకు బలైపోయిందన్నారు. వారికి వచ్చే సందేహాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘ నాయకుల వద్ద సమాధానం దొరకదన్నారు. ఉద్యోగులకు మంచి చేయాలనే సంకల్పం ఈ ప్రభుత్వానికి లేదని తమకు కాస్త ఆలస్యంగా అర్థమైందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకం ఉద్యోగుల్లో క్రమక్రమంగా సడలిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఈనెల 27న జరిగే చలో విజయవాడకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా చైర్మన్ ఎ.విద్యాసాగర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ మాట్లాడుతూ జెఎసి ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 104 సంఘాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎపి జెఎసి ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.ఇక్బాల్, రాష్ట్ర జెఎసి నాయకులు హరినాథ్ బాబు, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్ నాయకులు రవీంద్రబాబు, ఎస్‌టియు నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘ నాయకులు సాంబశివరావు, సోమయాజులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, విజయవాడ నగర శాఖ నాయకులు శ్రీరామ్, సంపత్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాలినాయుడు, జి.నారాయణరావు, విష్ణువర్ధన్ రావు, పి.రమేష్, సతీష్ కుమార్, బివి.రమణ, రాజబాబు, నజీర్, సిహెచ్.ప్రసాద్, మధుసూదన్ పాల్గొన్నారు.

వేలేరులో హైకోర్టు ఆదేశాలు బేఖాతరు

- వైఎస్సార్ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు
- వార్త సేకరణకు వెళ్లిన విలేకరులతో వాగ్వివాదం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: ఎటువంటి అనుమతులు లేకుండా చేపట్టిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నిర్మాణ పనులు ఆపాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామంలోని స్థానికులు విమర్శిస్తున్నారు. బాపులపాడు మండలం వేలేరు, రేమల్లె, సింగన్నగూడెం, మల్లవల్లి, జవహర్ నవోదయ రహదారి కూడలిలో ఆర్వోబీ వద్ద అనుమతులు లేకుండా ప్రజారవాణాకు ఆటకంకలిగేలా నిర్మిస్తున్న వైఎస్ఆర్ విగ్రహ నీర్మాణ పనులను నిలుపుదల చేయాలని హైకోర్టు ఈ నెల 10న స్టే ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ స్థానిక వైసీపీ నాయకుల ప్రోద్భలంతో విగ్రహ నిర్మాణ పనులు మంగళవారం కూడా నిరాటంకంగా సాగుతున్నాయి. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాల్సిన ఆర్ అండ్ బీ అధికారులు, పోలీసులు, పంచాయితీ అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో నిర్మాణపనులు ఎటువంటి ఆటకం లేకుండా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో విగ్రహం పనులు చేయిస్తున్నారు. నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన సామాగ్రి మొత్తాన్ని అక్కడే ఏర్పాటు చేసి బహిరంగంగానే నిర్మాణ పనులు జరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. హైకోర్టు ఉత్తర్వుల నిబంధల ప్రకారం స్టే విధించిన ప్రాంతంలో పార్టీకి చెందిన వ్యక్తులు గానీ ప్రజలు గానీ ఆ ప్రాంతంలో ఉండకూడదు, కానీ ఆ ప్రదేశంలో వైసీపీకి చెందిన వ్యక్తులు సుమారు 20మందికి పైగా కాపలాగా ఉన్నారు. హైకోర్టు స్టే ఉత్తర్వులున్నా నిర్మాణం జరుగుందనే సమాచారంతో పత్రిక విలేకరులు విధినిర్వహణలో భాగంగా వార్త కవరేజీ చేసేందుకు వెళ్లారు. అక్కడే కాపలాకాస్తున్న వైసీపీ కార్యకర్తలు విలేకరులను అడ్డుకుని పనికిరాని వార్తలు రాస్తున్నారని దుర్భాషలాడుతూ వాగ్వివాదానికి దిగారు. విధి నిర్వహణలో భాగంగా ఫోటో తీసుకునేందుకు వచ్చానని చెపుతున్నా వినకుండా విలేకర్ల మీదకు గుంపుగా రావడంతో అక్కడే ఉన్న ఎస్సై జనార్ధన్ వారిని ఆపి జర్నలిస్టును పంపించి వేశారు. దీనిపై ఆర్‌అండ్‌బి డిఇఇ విజయవాడ వారిని వివరణ కోరగా ఉదయం వచ్చి పనులు అపివేయించామని, పనులు మానుకుని అక్కడే కాపలా ఉండాలా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. మీడియా సమాచారంతో ఘటనా స్థలం వద్ద ఉన్న వారందరినీ పంపించివేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు సిఐ నరసింహమూర్తి తెలిపారు.

నిర్మాణ సామాగ్రిని సిద్ధం చేస్తున్న వైసిపి నేతలు

విలేకరులపై దుర్భాషలాడుతున్న వైసిపి కార్యకర్తలు

200 మందికి అన్న సమారాధన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: స్థానిక హనుమాన్ జంక్షన్లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం 200 మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజాము నుండి యాత్రికులు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అన్నప్రసాద వితరణకి సహకరించిన దాత గుంటముక్కల ప్రభాకర్ బిందుపల్లవి దంపతులు కుమార్తె లితిక పేరు మీద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు యాత్రికులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం దాత దాత ప్రభాకర్ను ఈవో కూచిపూడి శ్రీనివాస్ నూతన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నేర్సు భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం రామన్నపేట గ్రామంలో పాధి హామీ పథకం 2022-2023 సంవత్సరం నకు జరిగిన పనులపై మంగళవారం సర్పంచ్ మురాల కవిత అధ్యక్షతన సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. సామజిక తనిఖీ అధికారి జి వి శివప్రసాద్ పాల్గొని పనులు చేసేప్పుడు రైతులను కూడా పిలిస్తే వారు దగ్గర వుండి పనులు చేయించుకుంటారని ఇక నుండి అలా చేయాలి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ పూర్ణబాబు, వేతనదారులు పాల్గొన్నారు.

ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తూ ఎఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జి గీతాబాయి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న 14 మంది ఎఎన్ యమ్ లను సస్పెన్షన్ చేస్తూ ఇచ్చిన ఆర్డర్స్ వెంటనే రద్దు చేయాలని. తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏక కాలంలో ఒక్క ఎ ఎన్ ఎమ్ పలు రకాల సర్వేలు, వివిధ రకాల ఆరోగ్య సేవలు, 44 ఆన్లైన్ యాప్స్ లో చేయడం ఎంతో పని భారంతో కూడుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఏపీ స్టేట్ అధ్యక్షురాలు కొడాలి సునీత, జిల్లా అధ్యక్షురాలు ఈడుపుగంటి సులక్షణ, జిల్లా కార్యదర్శి బొల్లా విజయ, ఎం. ఉదయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

జిఓ 11 అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ అధికారాలు, డిడిఓ బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 11ను ఉమ్మడి కష్ణా జిల్లాలో వీలైనంత త్వరగా అమలు చేయాలని గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి.నాగేశ్వర్ నాయక్ కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జి ఓ,అమలకు ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించామని త్వరలో ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణాజిల్లా అధ్యక్షులు గోపీచంద్, నాయకులు జాని బాషా ,దినేష్, నవీన్, వివిధ మండలాల గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలు, అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: వీరమ్మ తిరునాళ్లలో వేలాది మంది యాత్రికులకు స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు, నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత అల్పాహారం, పాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. సుధీర్ టింబర్ డిపో అధినేత, లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ నూకల సాంబశివరావు ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేశారు. కూనపరెడ్డి వాసు ఆధ్వర్యంలో కాపుల రామాలయం సెంటర్లో మజ్జిగ పంపిణీని మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు ప్రారంభించారు. కాకాని పార్కు సెంటర్లో రామసత్యకిషోర్, కాటూరు రోడ్డులో అమృత కేటరర్స్ అధినేత కుటుంబరావు ఆధ్వర్యంలో తిరుగుగండ దీపాల యాత్రికులకు అల్పాహారం పంపిణీ చేశారు. యాత్రికులకు అల్పాహారం, పాలు, తాగునీరు అందించి సేవలందించడం భాగ్యంగా భావిస్తారు.

వాలంటీర్లకు పురస్కారాలు

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గుడివాడ టౌన్ పరిధిలోని 510, రూరల్ మండల పరిధిలోని 238 మంది వార్డు, గ్రామ వాలంటీర్లను ఎమ్మెల్యే కొడాలి నాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పిటిసి గొళ్ల రామకృష్ణ, గుడివాడ మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, ఎండిఓ జ్యోతి, గుడివాడ పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 36 వ డివిజన్ నందు 45 ఇళ్ళ పట్టాలను మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) మంగళవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ స్థానిక 36 వ డివిజన్ నందు గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 45 కుటుంబలకు వారు నివాసం ఉండే స్థలానికి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్‌లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, పట్టణ అధ్యక్షులు షేక్ సిలర్ దాదా, 36వ డివిజన్ కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సమిష్టిగా పని చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో రానున్న సాధారణ ఎన్నికలకు అన్ని శాఖలు సమిష్టి కృషితో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో ఎన్నికల వ్యయ నిర్వహణ ఎన్ఫోర్స్మెంట్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖర్చు పరంగా పోటీలో ఉన్న అభ్యర్థుల మధ్య సమాన అవకాశం కల్పించడం కోసం సాధ్యమైనంత వరకు ఖర్చును పరిమితం చేయడమే ఈ ఎన్నికల వ్యయ నిర్వహణ ఎన్ఫోర్స్మెంట్ విభాగాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చును రెండు రకాలుగా జమ కడతామని, దీనిలో మొదటిది భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిమితిలోపు ఖర్చు చేసేది, రెండవది నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ఖర్చు చేసే వ్యయంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేయవచ్చన్నారు. అంతకు మించి ఖర్చు చేస్తే అభ్యర్థులు అనర్హులవుతారన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల వ్యయాన్ని పర్యవేక్షించే యంత్రాంగం అయిన వ్యయ పరిశీలకులు, సహాయ వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్థిర నిఘా బందం, వీడియో నిఘా బందం, వీడియో వీక్షణ బందం, అకౌంటింగ్ టీమ్, మీడియా సర్టిఫికేషన్ మోనిటరింగ్ కమిటీ వంటి విభాగాలు సమిష్టిగా పని పనిచేస్తూ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.పెద్ద మొత్తంలో నగదు రవాణాతో పాటు బ్యాంకు లావాదేవీలు, మద్యం తరలింపుతో పాటు వాటి స్టాక్ పాయింట్ లు, అధిక మొత్తంలో బంగారం వెండి, విలువైన వస్తువుల తరలింపు విషయంలో పోలీసు, ఎక్సైజ్, ఆదాయ పన్ను, లీడ్ బ్యాంక్, ఫారెస్ట్, రవాణా, ఎయిర్పోర్ట్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ లు ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే యాప్ లో తనిఖీల్లో సీజ్ చేసిన తాలూకు వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని, ఆ యాప్ లో జిల్లా స్థాయి నోడల్ ఆఫీసర్లుగా పేర్లు నమోదు చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన అధికారుల వివరాలను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జీ వెంకటేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ పిఎస్ జయవర్ధన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక సంత రోడ్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి 71వ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తూట్ ఫన్ కార్ప్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వందలాది మంది యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఎం.నాగవెంకట కృష్ణకుమార్, బ్రాంచ్ మేనేజర్ జొన్నలగడ్డ కుమారి, బ్యాంక్ సిబ్బంది జయలక్ష్మి, బి రాంబాబు, ఎం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యపు కోరల్లో కొండపల్లి

స్పందించని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం

- బూడిద భయంతో స్థానికులు బెంబేలు

ప్రజాశక్తి - కొండపల్లి : కరోనా మహమ్మారిని మించిన బూడిద మహమ్మారి కొండపల్లి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో తీవ్రస్థాయిలో విజంభిస్తుంది. బూడిద మహమ్మారి ఈ ప్రాంతాన్ని మొత్తం చుట్టుముడుతున్న డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నెమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం ప్రజలలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. కాలం చెల్లిన ఎన్‌టిటిపిఎస్ యూనిట్లు పెద్దజల్లుతున్న బూడిద ఓపక్క, కాసులకు కక్కుర్తి పడి ఎక్కువ శాతం కాలుష్యం వెదజల్లుతుందని తెలిసి కూడా నాసిరకం బొగ్గుతో కాలం వెళ్లబుచ్చుతున్న డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ యాజమాన్య నిర్లక్ష్య ధోరణి స్థానిక ప్రజల పాలిట శాపంగా తయారైంది. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పాత కథే అన్నట్టు తేలిగ్గా తీసుకోవడంతో బూడిద వ్యాప్తి మరింత తీవ్రతరమైంది. ఈ బూడిదపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలాపాపం తలాపిడికెడు అన్నట్టుగా స్పందన లేకుండా ఉండటంతో స్థానికుల పరిస్థితి అగమ్య గోచరమైంది. ఈ బూడిద విషయం జగమెరిగిన సత్యం అయినప్పటికీ దీనిపై చర్యలు మాత్రం శూన్యం అవ్వడంతో స్థానిక ప్రజలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. కోరలు చాస్తున్న కాలుష్యంతో కొండపల్లి ఇబ్రహీంపట్నం పరిసర గ్రామాల ప్రజలు విలవిలాడుతున్నారు. రహదారుల వెంట బూడిద, వాతావరణంలో కలిసిన బూడిద వర్షంతో బతకలేక చావలేక జీవచ్ఛవాల్లా బతికీడుస్తున్న కొండపల్లి పరిసర ప్రాంతాల కాలుష్యపు బాధ వర్ణనాతీతం. పల్లి పరిశ్రమ ప్రాంతాల్లో బూడిద వాహనాల సంఖ్య పెరగడంతో కాలుష్యం మరింత పెరిగి ఆందోళనకు గురిచేస్తుంది. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ విడుదల చేస్తున్న బూడిద అటు గాలిలోని, ఇటు నీటిలోనూ, రహ దారిలోనూ ఎక్కడ చూసినా బూడిదమయంగా తయారైంది. పగలు రాత్రి తేడా లేకుండా కాలుష్యం మహమ్మారి ఈ ప్రాంతాలను చుట్టు ముడుతుంది. కొండపల్లి ప్రాంతం మరో ఉద్దానంలా తయారయ్యే పరిస్థితి అతి దగ్గరలోనే ఉంది. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నుంచి విడుదలయ్యే నుసి ఒకప్పుడు 30 నుంచి 35 శాతం మాత్రమే గాలిలో చేరేది. కానీ ప్రస్తుతం వినియోగిస్తున్న నాసిరకం బొగ్గుతో ఈ శాతం దాదాపుగా 55 నుంచి 60 శాతానికి చేరినట్లుగా పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా ఫ్లైయాష్

కొండపల్లి మున్సిపాలిటీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంది యాజమాన్యం విడుదల చేస్తున్న బూడిదతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బూడిద వర్షంతోనే ఇబ్బంది పడుతున్న ప్రజలకు పరిసర గ్రామాల్లో నిల్వ చేస్తున్న బూడిద అక్రమ నిల్వలు బడాబాబులు కాసులు కురిపిస్తుంటే మరోపక్క ప్రజారాజ్యం తీవ్ర ఆందోళనలో పడింది ఈ బూడిదతో ఉన్న ప్రజలు శ్వాస కోసం ఊపిరితిత్తుల సమస్యలకు చర్మవ్యాధులు గుండె జబ్బులు కిడ్నీ సమస్యలు మానసిక ఆందోళనలు పంటలలో దిగుబడి తగ్గుదల స్త్రీలలో గర్భధారణ సామర్థ్యం తగ్గటం తదితర సమస్యలు వెంటాడుతున్న ప్పటికిని అటు ఎన్టీపీఎస్ యాజమాన్యం కానీ ఇటు ప్రభుత్వ అధికారులు గానీ కాలుష్య నియంత్రణ అధికారులు కానీ కనీసం చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలే ఆందోళనకు సిద్ధమవుతున్నారు. నిరంతరం వందల లారీలు ఓవర్ లోడ్ తో గుడి చెరువు నుంచి రవాణా వలన రోడ్లపై ప్రయాణించే వాహనదారులు విద్యార్థులు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. బూడిద లారీల వల్ల శబ్ద పర్యావరణ కాలుష్యం దుమ్ము విపరీతంగా పెరిగిపోయి రోడ్లపై ప్రయాణికులు వాహనాలు నడపలేక దుమ్ము వల్ల రోడ్డు కనపడకపోలే యాక్సిడెంట్లు గురవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. గ్రీన్ జోన్‌గా ఉన్న ప్రాంతంలో ప్రజలకు రోడ్లు ఇరువైపులా మొక్కలు నిరంతరం రోడ్లపై నీరు ట్రాక్టర్‌తో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌కు ఉన్న యాజమాన్య నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

టోపీలకు, కళ్ళజోళ్లకు పెరిగిన గిరాకీ

కొండపల్లి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో పెరిగిపోయిన కాలుష్యం ఏ స్థాయికి చేరిందంటే ఈ ప్రాంతంలో ప్రజలు టోపీలు, కళ్ళజోళ్ళు లేకుండా బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో ఈ ప్రాంతంలో టోపీలకు కళ్ళజోళ్లకు గిరాకీ పెరిగింది. దీనిపై ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యానికి సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని, చర్యలు చేపట్టేలా కాలుష్య మహమ్మారి నుంచి కొండపల్లి పరిసర గ్రామాలని కాపాడాలని కోరుతున్నారు.

శామ్‌సంగ్ గెలాక్సీపై క్యాష్‌బ్యాక్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శామ్‌సంగ్ గెలాక్సీ ఏ34 స్మార్ట్ ఫోన్‌పై అద్భుతమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్ అందిస్తున్నట్లు శామ్‌సంగ్ షోరూమ్ మేనేజర్ కె.ఈశ్వర్ ప్రభు ఒక ప్రకటనలో తెలిపారు. 34 5జి శాంసంగ్ గెలాక్సీ ఫోన్ అత్యాధునిక టెక్నాలజీ, డిజైన్, నైటోగ్రఫీ వంటి ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ సెగ్మెంట్‌లో అత్యుత్తమమైన ఐపి 67 రేటింగ్, గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్టర్, 4 ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌గ్రేడ్ 5 సెక్యూరిటీ అప్డేట్‌లతో అన్ని రకాలైన ప్రత్యేకతలను కలిగిఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఆఫర్‌గాఇపుడు రు. 3వేలు తక్షణ తగ్గింపుతో అందుబాటులో ఉందని వినియోగదారులు త్వరపడాలని కోరారు. వివరాలకు శాంసంగ్ షోరూమ్ నందుగాని లేదా అన్ని ఎలక్ట్రానిక్ షోరూమ్ నందు గాని సంప్రదించవచ్చని తెలిపారు.

నవరత్నాల పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఆసీఫ్, మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ రాజేష్

పొత్తుల కోసం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు : ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తుల కోసం ఎంతకైనా దిగజారుతాడని ఎపి స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్ అన్నారు. గడప గడపకు మన ఆసిఫ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో పశ్చిమ సమన్వయకర్త షేక్ ఆసిఫ్, నగర మేయర్ భాగ్యలక్ష్మీతో కలిసి డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లో అనేక మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి తమ ప్రభుత్వం కోట్లాది రూపాయాలను ఖర్చు చేసిందన్నారు. కొండ ప్రాంతంలో గడప గడపకి పథకం అందిందని ప్రజలు, ఎస్సీ ఎస్టీ, బీసీ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. విద్యా, వైద్యానికి సంబంధించి 51వ డివిజన్‌లో అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు ఎం.డి. ఇర్ఫాన్, పడిగపాటి చైతన్యరెడ్డి, పణుకు ఫణీ, కొరంగజి భాను, చిన్నోడు పడాల చిన్న పీ. రాము, గొల్లపల్లి విజయశంకర్, కుంభ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా మిత్ర అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరుసగా నాలుగో ఏడాది గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గానికి సంబంధించి 15వ డివిజన్ రామలింగేశ్వర 70 సచివాలయం చెందిన మదన పోయిన వాణి మహాలక్ష్మి, సేవా వజ్ర, పుప్పాల ఉషారాణి, సేవా రత్న అవార్డు, మిగతా 74 మందికి సేవమిత్ర అవార్డుల ను వాలంటీర్లకు వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గం ఇంచార్జి దేవినేని అవినాష్, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, నాయకులు పాల్గొన్నారు.

నగరంలో మలేసియా ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మలేసియాలో విద్యాభ్యాసానికి మంచి అవకాశాలు ఉన్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నగరంలోని హోటల్ నోఓటల్‌లో మలేసియా గ్లోబల్ సర్వీసెస్ అధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్ మంగళవారం జరిగింది. ఈ ఫెయిర్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమ చంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేసియాలో ఉన్నత కోర్సెస్‌కు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. నగరంలో మలేసియా విశ్వ విద్యాలయాల ప్రతినిధులు పాల్గొని అక్కడి కోర్సులు వివరించారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఉషా రాజ్య లక్ష్మి, పలువురు ప్రముఖులు, మలేసియా యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా.. వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలతో ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గంలో ఆరుగురికి మంజూరైన రూ.4.65 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో మంగళవారం ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి అనేక కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. రూ.16,852 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు, వివిధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతోపాటు నాడు–నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు ప్రతిఒక్కరూ తమ మొబైల్స్‌లో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా... సమీపంలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల వివరాలు, ఏ వ్యాధులకు ఏఏ ఆస్పత్రులలో వైద్యం అందుతుందో సమాచారం తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న తమకు చేయూతనిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మల్లాది విష్ణుకి లబ్ధిదారుల కుటుంబసభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

యూనియన్ మ్యూచువల్ ఫండ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఖాతాదారుల కోసం ప్రత్యేకంగా యూనియన్ మ్యూచువల్ ఫండ్‌ను సరికొత్తగా తీసుకువచ్చినట్లు సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్షద్ పటేల్ తెలిపారు. నగరంలోని యూనియన్ మ్యూచవల్ కార్యాలయంలో సోమవారం నూతన పథకం గురించి తెలియచేసేందుకు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార సంస్థలకు అనువైన విధంగా, అవసరమైన వారికి పెట్టుబడిని అందించేందుకు ఈనూతన ఫండ్ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పథకం ఫిబ్రవరి 13న ప్రారంభమైందని, ఈనెల 27వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. వ్యాపారస్తులకు అనువైన విధంగా ఉండేలా ఈ పథకాన్ని రూపొందించారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సరికొత్త పథకం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ జీవిత భీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ తమ కొత్త పథకాన్ని ప్రారంభించిందని వినియోగదారులకు పూర్తిస్థాయి భరోసా కల్పించేలా ఉంటుందని సంస్థ ఏరియా మేనేజర్ కె.ఎస్.ప్రసాద్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. టాటా ఏఐఎ కొత్త బ్రాండ్ ' హర్ వర్క్ కే లియో తైయార్ ' పేరుతో నూతన పథకాన్ని తీసుకవచ్చినట్లు తెలిపారు. ఈనూతన పథకం విభిన్న పరిష్కారాల ద్వారా వినియోగదారులతో భాగస్వామ్యం చేయడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపారు. ఈ కొత్త బ్రాండ్ థీమ్‌ను ఆకర్షణీయంగా అందించానికి టాటా ఏఐఎ – గిల్వీ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుందని తెలిపారు. టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్‌తో వినియోగదారులు ఇపుడు తమ భవిష్యత్తు గురించి ఎలాంటి భయాలు లేకుండా ఉండవచ్చని తెలిపారు.

యుకెజి విద్యార్థుల పట్టభద్రుల వేడుక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో రవీంద్ర భారతి స్కూల్‌లో మంగళవారం రాత్రి యూకేజీ పట్టభద్రుల వేడుక ఘనంగా నిర్వహించారు. నందిగామ ఎమ్.ఇఒ ఎం.పద్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలతో గాన, నత్యాలతో తల్లిదండ్రులను అలరించారు. ఎంఇ ఓ పద్మ ప్రిన్సిపల్ రాము మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టివి, సెల్‌ఫోన్లు, ఇలాంటి అనవసర విషయాలపై దష్టి పెట్టకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని, చదువుపై ఫోకస్ పెడితే మంచి రిజల్ట్ వస్తుందని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని తల్లిదండ్రులకు, స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.